ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వికారాబాద్ - మేడ్చల్
జిల్లాల వార్తలు
5
బుధవారం 30 అక్టోబరు 2024


డీఎంహెచ్‌వోగా వెంకటరమణ

వికారాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.పాల్వాన్‌కుమార్ బదిలీ అయ్యారు. ఆయనను సిద్దిపేట డీఎంఅండ్‌హెచ్‌వోగా నియమించగా, ఆయన స్థానంలో ప్రభుత్వసాధారణ ఆసుపత్రిలో ఆర్ఎంవోగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వై.వెంకటరవణను నియమిస్తూ మంగళవారం ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్. చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



ప్రభుత్వ పని తీరుపై 'ఆరా'


సంక్షేమ పథకాల అమలు, నేతలపై నివేదిక



తాండూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 11 నెలలు గడుస్తోంది. ఇన్ని నెలల ప్రజా పాలనపై ప్రభుత్వం ఆరా తీస్తుంది. ప్రత్యేకంగా ఈ సర్వేను పోలీసు శాఖకు చెందిన ఇంటలిజెన్స్ విభాగం ద్వారా చేయిస్తోంది. మరోనెల రోజుల్లో యేడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా లోటుపాట్లను సరిదిద్దుకునే యోచనలో సర్కారు ఈ సర్వే చేపట్టినట్లు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి పని తీరు ఎలా ఉంది? జిల్లాలో ఎమ్మెల్యేలు బాగా పని చేస్తున్నారా? ప్రజలకు అందుబాటులో ఉన్నారా? హైడ్రాపై ప్రజల అభిప్రాయం ఏమిటి ? తదితర అంశాలపై ఆరా తీస్తున్నారు. ఇందిరమ్మ ఇల్లు, రుణమాఫీ అమలు, రైతు భరోసాతో పాటు స్థానిక నాయకుల తీరుపై ఆరా తీస్తున్నారు. ఈ సర్వే ఆధారంగా భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో నేతలకు టికెట్ ఇచ్చే అంశాన్ని పరిశీలించే అవకాశాలున్నాయి. గ్రామాల్లో 50 మందిని, పట్టణాల్లో 50-75 మంది చొప్పున ఇంటలిజెన్స్ విభాగం వారు పలకరించి వివరాలను రాబడుతున్నారు. ప్రధానంగా సీఎం, ఎమ్మెల్యే పనితీరు , రైతుభరోసా ఇప్పటి వరకు ఇవ్వకపోయినా రైతుల్లో, ప్రజల్లో ఉన్న భావన, తదితర అంశాలపై ప్రధానంగా ఫోకస్ చేస్తున్నారు. ఈ నివేదికను నియోజకవర్గాల వారీగా తయారు చేసి ప్రభుత్వానికి అందజేయనున్నారు. నియోజకవర్గానికి 10 వేల మందికి పైగా ఈ సర్వేలో వివరాలను సేకరిస్తున్నారు.









వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

కుల గణనకు ఏర్పాట్లు

మేడ్చల్‌ప్రతినిధి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్ కులగణనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కుల గణన పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ సీఎంఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డి, డీఆర్‌వో హరిప్రియ పాల్గొన్నారు.







మట్టి ప్రమిదలకు భలే గిరాకీ..

సైజును బట్టి డజన్ మట్టి ప్రమిదలకు రూ.60 నుంచి రూ.150 వరకు విక్రయిస్తున్నారు. అలాగే ధనలక్ష్మి పూజకు సంబంధించిన దొంతులకు సైతం డిమాండ్ పెరిగింది. వెరైటీని బట్టి రూ.75 నుంచి రూ.200 వరకు విక్రయిస్తున్నారు. దీంతో ఆయా దుకాణాలు మహిళలతో సందడిగా మారాయి. పండుగ స్పెషల్ పేనీలు.. పాలల్లో వేసుకుని ఆరగించే పేనీలు పండుగ స్పెషల్‌గా ప్రతి స్వీట్ షాప్‌లో విక్రయిస్తారు. పండగకు ముందే వీటిని ప్రత్యేకంగా తయారు చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచుతారు. కిలోకు రూ.400 నుంచి రూ.600లకు విక్రయిస్తున్నారు.



దీపావళి సందడి

రేపటి పండగకు సర్వం సిద్ధం

- లక్ష్మీపూజ, దీపారాధనకు ఏర్పాట్లు పూర్తి
- ఆకాశాన్నంటిన టపాసుల రేట్లు
- ఉమ్మడి జిల్లాలో 247 దుకాణాల ఏర్పాటు
- భగ్గుమంటున్న పూజా సామగ్రి ధరలు
- మట్టి ప్రమిదలకు భారీ డిమాండ్
- కొనుగోలుదారులతో సందడిగా మార్కెట్లు

మేడ్చల్‌ప్రతినిధి/వికారాబాద్, అక్టోబరు 29,(ఆంధ్రజ్యోతి) : దీపావళి పండగను పురస్కరించుకుని ఉమ్మడి జిల్లాలో వందల సంఖ్యలో టపాసుల దుకాణాలను ఏర్పాటు చేశా రు. మొత్తం 247 దుకాణాలకు అనుమతులు లభించాయి. అందులో షాద్‌నగర్ నియోజకవర్గంలో 45, అమనగల్లులో 15, చేవెళ్లలో 69, ఇబ్రహీంపట్నంలో 20, కొడంగల్‌లో 26, వికారాబాద్‌లో 34, తాండూరులో 13 ఉన్నాయి. టాపాసుల దుకాణాల్లో ఫైర్ నిబంధనలు మిగతా7వ పేజీలో...



రైతులకు తెలియకుండానే

వారి పేరిట రుణాలు!

- బంట్వారం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో అవకతవకలు
- పోలీసులను ఆశ్రయించిన బాధిత రైతులు



మేనేజరుతో మాట్లాడుతున్న బాధితులు

బంట్వారం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రైతులకు తెలియకుండా వారి పేరిట రుణాలు మంజూరు చేసి ఆ అప్పును తిరిగి చెల్లించమంటూ బ్యాంకర్లు అడుగుతోన్న ఘటన వెలుగు చూసింది. బంట్వారంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఈ గోల్‌మాల్ జరిగింది. బాధిత రైతుల కథనం ప్రకారం.. బంట్వారం మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో మర్పల్లి రాములు అనే రైతులకు 2.20 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. రాములు ఆ భూమిపై బంట్వారం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రూ.లక్ష రుణం తీసుకున్నారు. అయితే,

మిగతా 8వ పేజీలో...

ఓటరు ముసాయిదా

విడుదల

- నెలరోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ
- మార్పులు, చేర్పులు, కొత్తగా నమోదుకు చర్యలు
- 2025 జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటన



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : వికారాబాద్ జిల్లా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొత్త ఓటర్ల నమోదుతో పాటు ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేపట్టేందుకు వీలుగా మంగళవారం ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించగా, 2025, జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం 9,90,858 మంది ఓటర్లు ఉండగా, వారిలో 4,88,679 మంది పురుషులు, 5,02,144 మంది మహిళలు, 35 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. జిల్లాలో అత్యధికంగా పరిగి నియోజకవర్గంలో 2,68,583 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1,34,482 మంది పురుషులు, 1,34,092 మంది మహిళలు, 9 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో 2,32,884 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1,15,531 మంది పురుషులు, 1,17,339 మంది మహిళలు, 14 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు నమోదయ్యారు. తాండూరు నియోజకవర్గంలో 2,45,941 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1,19,081 మంది పురుషులు, 1,26,853 మంది మహిళలు, 7 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో 2,46,450 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1,19,585 మంది పురుషులు, 1,23,860 మంది మహిళలు, 5 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు.

నవంబరు 28 వరకు అభ్యంతరాలకు అవకాశం

కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాపై ఈనెల 29 నుంచి

మిగతా 8వ పేజీలో...



దీపావళి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

శాంతి 70 - నారాయణగూడ 2.15,9.15

తారకరామ - కాచిగూడ 11.15,6.00 | ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30,9.30 | SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 7.30am | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45

AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి
10.00,1.00,7.30,10.50 తమిళ్: 4.45pm

AAA ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
10.05,1.25,7.40,10.30 తమిళ్: 4.20pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.45,4.50,9.50,8.00 తమిళ్: 8.45,11.50,7.55,11.00
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.45,11.55,2.20,6.00 7.00,9.30,10.40
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.20,12.45,1.15,4.10,7.35,11.00
సినిమాస్ - బాలానగర్ 10.15,1.15,4.10,7.35,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట

జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.45,3.20,6.55,7.15,10.30
ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,2.50,6.25,10.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,11.50,2.30,6.00 7.00,9.40,10.40 తమిళ్: 11.15,6.25,10.00
10.00,1.10,4.30,7.40,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.30,7.40,10.45 తమిళ్: 4.30pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.10,4.30,7.40,10.50
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25,1.30,4.35,7.40,10.45
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.50,1.10,4.30,7.55,11.15 తమిళ్: 9.30,12.00,4.15,7.35,11.00
JP జె.పి.సినిమాస్ - చందానగర్ 10.10,1.30,4.35,7.40,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,1.15,7.45,11.15 తమిళ్: 7.35,11.00

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00 | వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00 | శ్రీరమణ - అంబర్‌పేట్ 6.15,9.15
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15 | జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
రామకృష్ణ 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15 | రాజ్యలక్ష్మి 70 ఎంఎం - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
సెవ్వేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.15,2.30,6.00,9.15 | శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00 | స్వప్న కాంప్లెక్స్ - కాటెదాన్ 11.15,6.00
తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 11.15,2.00,9.00 | BR హైటెక్ - మాదాపూర్ 8.00am
 | సాయిరాం - మల్కాజిగిరి 8.00am
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | శ్రీరాములు - మూసాపేట్ 7.45am
 | గోకుల్ - ఎర్రగడ్డ 8.00am
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | శెట్టి సినిమాస్ - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE



శాంతి 70 - నారాయణగూడ 6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,6.30 | ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.15,9.20
తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 2.00,9.00 | సెవ్వేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.30,6.15
ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00 | స్వప్న 70 - కాటెదాన్ 11.15,6.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 2.30,9.45 | ముకుంద్ 70 - మేడ్చల్ 2.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.50,2.50,7.50,10.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.40,7.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.30,11.00
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.05pm
PVR బికాస్ - హైటెక్‌సిటీ 1.55pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 12.30,3.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,7.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,4.55
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 4.40pm
మంత్రామాల్ - అత్తాపూర్ 4.45pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.30,10.40
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.00,10.30
సినిమాస్ - బాలానగర్ 10.10pm
సినిమాస్ - చందానగర్ 10.10pm
సినీటౌన్ - మియాపూర్ 4.40pm
రాఘవేంద్ర - మల్కాజిగిరి 10.10pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,4.20
మూవీటైమ్ - అమీర్‌పేట 11.15,10.15
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30pm

GLOBAL CINEMAS RELEASE

కె.జి.ఎఫ్, సలార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ అందించిన కథతో రాబోతున్న గొప్ప చిత్రం "బఘీర
దీపావళి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

శాంతి 70 - నారాయణగూడ 11.00,6.00

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45 | శ్రీసాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
తారకరామ - కాచిగూడ 2.15,9.00 | కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 2.30,9.30

AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.50,7.55,10.50 కన్నడ: 1.25PM | AAA ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.20,4.40,7.05,10.10

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.15,12.35,7.15,10.40
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.15,1.20,4.45,7.45,11.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.30pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,12.35,7.15,10.40
PVR గలేరియా - పంజాగుట్ట
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.35,7.30,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.30,7.35,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,1.30,4.35,7.25,10.40
ఏషియన్ రాధిక - కాప్రా 10.35,7.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్

Cinepolis సుధా - శాలిబండ 10.10,4.40,11.20 | JP జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.35,4.30,7.35,10.45
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 9.30,12.30,7.55,10.15 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,1.25,4.40 కన్నడ: 1.00,7.00

తారకరామ 70 - కాచిగూడ 2.15,9.00 | ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ |
తాళ్లూరి - ఇసిఐఎల్ 11.15,6.15,9.15 | ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.15,6.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45 | SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
 | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.15,2.15 |

GLOBAL CINEMAS RELEASE



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00 | శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15
ఇంద్ర నాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15 | తాళ్లూరి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00 | వెంకటేశ్వర 70ఎంఎం - తూప్రాన్
అంబలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,9.15 | 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.25,3.05,8.15
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.45,4.40,7.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.10,10.40
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 7.55pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 12.00,4.50,10.40
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 2.15,10.40
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.30,8.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.30,8.30
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 11.00,8.15
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25,4.40
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.40
సినిమాస్ - బాలానగర్ 4.30,10.20
సినిమాస్ - చందానగర్ 11.30,7.40
సినీటౌన్ - మియాపూర్ 11.30,8.00

GLOBAL CINEMAS RELEASE

దీపావళి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30 | SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.45,11.35,2.25,5.10,8.00,10.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.50,10.15,1.05,1.35,4.10, 4.40,7.20,7.40,10.25,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.20,10.00,1.15,4.00, 4.30,7.45,10.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,10.00,12.15,1.15,3.30 4.30,6.45,7.45,10.00,11.00
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 9.20,10.00,1.15,4.30,7.45,11.00
ఎం.పి మాల్ - కాచిగూడ 9.40,12.55,4.10,7.25,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.10,10.00,1.15,4.30, 7.15,7.45,10.40,11.00
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 9.00,10.00,1.15,4.30,7.45,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.50,1.00,4.20,7.35,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.35
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.20,1.25,4.35,7.25,10.35
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,12.50,4.00,4.50,7.10,10.20
సినిమాస్ - బాలానగర్ 9.40,12.50,4.00,4.50,7.10,10.20
సినిమాస్ - చందానగర్ 9.40,12.50,4.00,4.50,7.10,10.20
సినీటౌన్ - మియాపూర్



MUKTA A2 CINEMAS RAMAKRISHNA GLITTERATI ABIDS

TARAKARAMA 70MM - KACHIGUDA

AMB CINEMAS GACHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS

PVR INOX: CYBERBAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | IRRUM MANZIL | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM MALL - GACHIBOWLI | R.K.COMPLEX - BANJARAHILLS | GVK ONE - BANJARAHILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA

Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL


ASIAN CINEMAS: MCUBE |CINESQUARE | RADHIKA MJR SQUARE| CINEPLANET | SHIVA GANGA | SHA | JP CINEMAS | GPR

DILSUKHNAGAR | CHANDANAGAR | BALANAGAR | MIYAPUR | MALKAJGIRI

TIVOLI | AAA CINEMAS - AMEERPET

MOVIE MAX AMR MALL MOULALI | MOVIE TIME GACHIBOWLI AMEERPET - SKYMALL

దీపావళి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | విమల్ 70 - బాలానగర్
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ | తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్

ఏషియన్ సత్యం - అమీర్‌పేట | గలేరియా - పంజాగుట్ట | మూవీటైమ్ - అమీర్‌పేట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | బికాస్ - హైటెక్‌సిటీ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా
ఎ.ఎం.బి - గచ్చిబౌలి | | ప్రిజంమాల్ - సనత్‌నగర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | | మంజీరామాల్ - కూకట్‌పల్లి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ | ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి | సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జిఎస్ఎమ్ - మదీనగూడ | ఆట్రియమ్ - గచ్చిబౌలి | మంత్రామాల్ - అత్తాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | సుధా - శాలిబండ |
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ |
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సినిమాస్ - బాలానగర్ | టివోలి - సికింద్రాబాద్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | జె.పి.సినిమాస్ - చందానగర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | సినీటౌన్ - మియాపూర్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | రాఘవేంద్ర - మల్కాజిగిరి | సినీ ప్లానెట్ - కొంపల్లి | మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

NTR CINEMAS

విజయవంతమైన 3వ వారం



విజయవంతమైన 3వ వారం



విజయవంతమైన 5వ వారం



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.15,9.45
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.00 | SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00,2.30,7.55,10.40
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,3.55,7.10,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.30,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,7.35,11.00 4DX: 1.50pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.10pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 3.45,10.20
PVR గలేరియా - పంజాగుట్ట 12.40,7.25,11.00
PVR బికాస్ - హైటెక్‌సిటీ 4.25,11.00
PVR సినీపార్క్ - ఎర్రమంజిల్ 4.05,10.40 4DX: 1.20
ఎం.పి మాల్ - కాచిగూడ 11.20,6.40 హిందీ: 3.00,10.20
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,3.00,6.40,10.20
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.20,6.40,10.20 హిందీ: 3.00pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.20,3.00,6.40,10.20
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,7.20
సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 2.00pm
మంత్రామాల్ - అత్తాపూర్ 1.00pm హిందీ: 11.05pm
సుధా - శాలిబండ 10.30pm
ఏషియన్ రాధిక - కాప్రా 1.20pm
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 7.20pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 6.40pm
సినిమాస్ - బాలానగర్ 7.00pm
సినిమాస్ - చందానగర్ 6.40pm
సినీటౌన్ - మియాపూర్ 4.40pm
రాఘవేంద్ర - మల్కాజిగిరి 3.50pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.15,10.30
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.30pm
ప్రిజంమాల్ - సనత్‌నగర్ 12.00pm
టివోలి - సికింద్రాబాద్ 1.10,7.30
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 7.00pm

యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వం లక్ష్యం


స్కిల్ యూనివర్సిటీ భవనం డిజైన్‌ను విడుదల చేస్తున్న కేఎల్లార్

కందుకూరు, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ మహేశ్వరం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వం మీర్కాన్‌పేటలో ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్సిటీ మ్యాప్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యువతకు మెండుగా ఉద్యోగావకాశాలు కల్పించేలా పథకాలను అమలు చేస్తోందన్నారు. మీర్కాన్‌పేటలో స్కిల్ యూనివర్సిటీని నిర్మిస్తామన్నారు. నవంబరు 6న పనుల ప్రారంభోత్సవానికి సీఎం రేవంతర్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు.


స్కిల్ యూనివర్సిటీ భవన నమూనా

ప్రభుత్వ స్థలంలో.. బోర్డు మాయం!

● పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు ● ప్రభుత్వ స్థలంలో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదన

మేడ్చల్ టౌన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మేడ్చల్‌లోని సర్వేనంబర్ 145లోని ప్రభుత్వస్థలాన్ని కాపాడేందుకు ఒక వైపు అధికారులు ప్రయత్నాలు చేస్తోంటే మరోవైపు రియల్టర్లు కబ్జాలకు యత్నిస్తున్నారు. దాదాపు రూ.30 కోట్ల విలువ చేసే ఈ స్థలంపై కన్నేసిన రియల్టర్లు ఇప్పటికే కొద్దిభాగాన్ని కబ్జాచేశారని అధికారులు గుర్తించారు. మేడ్చల్-కిష్టాపూర్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ భూమిలో ప్లాట్లకు హద్దురాళ్లు పాతినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. ప్రభుత్వ స్థలం అని పాతిన బోర్డులను గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారు. 2ఎకరాల 29గుంటల ప్రభుత్వ భూమిని కాపాడేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ స్థలానికి ఆనుకొనున్న కాలనీకి అప్రోచ్ వేసుకున్న కాలనీవాసులు శాశ్వత రోడ్డుకు ప్రయత్నిస్తున్నారు. కబ్జాదారుల ప్రయత్నాలను అధికారులు రోడ్డును తొలగించడంతో భూ వివాదం తారాస్థాయికి చేరింది. ఈ విషయంలో సీరియస్‌గా ఉన్న తహసీల్దార్ శైలజ సెలవుపై వెళ్లడంతో రియల్టర్లు ఆనందించారు. తహసీల్దార్ తిరిగి విధుల్లో చేరి ఆ స్థలానికి కంచె ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభించడంతో రియల్టర్లలో మళ్లీ హల్‌చల్ మొదలైంది. రెండు వెంచర్లకు దారులు ప్రభుత్వస్థలం నుంచే ఉండటంతో వెంచర్లలో ఇళ్లు కట్టుకున్న వారు, వారికి ప్లాట్లు విక్రయించిన రియల్టర్లు రాజకీయ అండతో అధికారులను అడ్డుకుంటున్నట్లు తెలుస్తోంది.

రిజిస్ట్రేషన్ల నిలిపివేతకు లేఖ

సర్వే నంబర్ 145లో తమ అనుమతి లేకుండా రిజిస్ట్రేషన్లు చేయెుద్దని తహసీల్దార్ శైలజ మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ రాశారు. ప్రభుత్వ స్థలంలోని హెచ్చరిక బోర్డులు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు ఆమె చేశారు.

సబ్‌స్టేషన్‌కు కేటాయించే ప్రతిపాదన

సర్వే నంబర్ 145లోని 2ఎకరాల 29 గుం టల భూమిని ట్రాన్స్‌కోకు అప్పగించేందుకు అధికారులు ప్రతిపాదించారు. రెవెన్యూ అధికారులు జిల్లా అధికారులకు నివేదిక పంపారు. మేడ్చల్‌లో మరో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలం ఇవ్వాలని ట్రాన్స్‌కో ప్రభుత్వాన్ని కోరడంతో ఈ భూమి కేటాయించాలని నిర్ణయించారు. గతంలో సర్వే నంబర్ 145లోని 14గుంటలను ఫైర్ స్టేషన్‌కు కేటాయించినా ఆ శాఖ స్వాధీనం చేసుకోలేదు. దీంతో మొత్తం స్థలాన్ని సబ్‌స్టేషన్‌కు అప్పగించనున్నట్లు తెలుస్తోంది.


ప్రభుత్వ స్థలంలో ఇటీవల అధికారులు తొలగించిన రోడ్డు

గజం జాగ కూడా వదలం



ప్రజలు మోసపోకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశాం. సర్వే నంబర్ 145తో పాటు మరి కొన్నింటికి సంబంధించిన ప్లాట్ల రిజిస్ట్రేషన్లు చేయరాదని, ఒక వేళ చేస్తే దానికి తమ అనుమతి పొందాలని మేడ్చల్ ఎస్‌ఆర్‌ఓకు లెటర్ రాశాం. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు తప్పవు. హెచ్చరిక బోర్డులు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాం. - శైలజ, తహసీల్దార్


కంట్రోలింగ్ పాయింట్ల మ్యాపింగ్ చేస్తున్న అధికారులు

ప్రారంభమైన డ్రోన్ సర్వే

తాండూరు, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి):అమృత్ 2.0లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన పట్టణాల్లో తాండూరు మున్సిపాలిటీ ఒకటి. ఈ నేపథ్యంలో మంగళవారం డ్రోన్ సర్వే ప్రక్రియను తాండూరులో ప్రారంభించారు. సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు వరప్రసాద్, గోపాల్‌లు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది కలిసి మల్‌రెడ్డిపల్లి, గొల్లచెరువు, హైదరాబాద్ రోడ్డు ప్రాంత హసన్‌నగర్, పాత తాండూరులో కంట్రోల్ పాయింట్ల ప్రక్రియను చేపట్టారు. శాటిలైట్ ద్వారా ప్రతీ రెండు కిలోమీటర్లకు ఒక పాయింట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ నలుమూలల కంట్రోల్ పాయింట్లను డ్రోన్ కెమెరాతో జియోగ్రాఫికల్ సర్వే చేపట్టనునన్నట్టు అధికారులు తెలిపారు. డ్రోన్ పైలెట్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులు సర్వే చేస్తున్నారు. 2050 మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేస్తున్న ఈ సర్వే పది రోజుల పాటు కొనసాగనుంది.

వికారాబాద్ విద్యార్థినికి బంగారం పతకం

వికారాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వారణాసి ఐఐటీలో బీటెక్ చదివిన వికారాబాద్ పట్టణానికి చెందిన పోకల గౌతమి బంగారు పతకం సాధించింది. బీటెక్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో వివిధ అంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సోమవారం వారణాసి ఐఐటీలో నిర్వహించిన 13వ స్నాతకోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా బంగారు పతకం, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకుంది.

రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు లేకుండా చూడాలి

పెద్దేముల్, అక్టోబరు 29: తట్టెపల్లి-జిన్‌గుర్తి రోడ్డు నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ ఆదేశించారు. పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆర్‌అండ్‌బీ, ఫారెస్ట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రెండు శాఖల అధికారులు సంయుక్తంగా మ్యాప్‌ద్వారా పరిశీలన చేసి సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం తాండూరు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులతో చర్చించారు. ఈసమావేశంలో అధికారులు మాణిక్యరావు, తారాసింగ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికే కుల సర్వే


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్ ప్రతినిధి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే(సమగ్ర ఇంటింటి సర్వే) ఉద్దేశ్యం వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, తెగల, ఇతర పేద వర్గాల అభ్యున్నతి కోసమేనని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో సర్వేపై జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి శేఖర్‌తో కలిసి సూపర్‌వైజర్లకు శిక్షణ నిర్వహించారు. సీపీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో సర్వేలో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై అదనపు కలెక్టర్ సూచనలు అందించారు. ఎన్యూమరేటర్లకు కేటాయించిన ఈబీలో ప్రతీ కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించాలన్నారు. హౌజింగ్‌లిస్ట్ అయిన ప్రతీ ఇంటికి స్టిక్కర్‌ని అంటించాలన్నారు. ఎన్యుమరేషన్‌ను గోప్యంగా ఉంచుతామన్నారు. ఎన్యుమరేటర్లు డేటాఎంట్రీ కేంద్రానికొచ్చి ఆపరేటర్‌తో ఎంట్రీని తప్పుల్లేకుండా పూర్తి చేయించాలన్నారు. సేకరించిన డేటాలో 10శాతం కుటుంబాలను రాండమ్‌గా ఎంచుకొని రీసర్వే చేయాలన్నారు. సర్వే సమర్థంగా నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫారాల పూరించే అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో వివరించారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి


మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్

వికారాబాద్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ కుల అంశాలపై సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఇంటింటి సర్వేపై అధికారులకు సూచనలు చేశారు. ఎన్యూమరేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ సిద్ధం చేయాలన్నారు. ఎంపీడీవోలు,తహసీల్దార్లు ఎన్యూమరేటర్ల వివరాలను అందజేయాలని ఆదేశించారు. రెవెన్యూ గ్రామాలు, పంచాయతీల విలీనంతో ఉత్పన్నమయ్యే సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేకు అత్యుత్తమ ఎమ్యూనేటర్లనే ఎంపిక చేయాలని ఆదేశించారు. తసహీల్దార్లు, ఎంపీడీవోల వద్ద నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, సర్వే ఫార్మాట్, ఇళ్లకు అతికించే స్టిక్కర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సర్వేలో తప్పులు దొర్లకుండా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం సర్వేపై మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించారు. అంతకు ముందు నూతన ఇన్‌చార్జి కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతిలు మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. సమావేశంలో డీఆర్‌డీవో శ్రీనివాస్, సీపీవో అశోక్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

సమగ్రంగా ఇంటింటి సర్వే

తాండూరు: కుల గణనకు అధికార యంత్రాగం, సిబ్బంది నియమకంపై నిమగ్నమయ్యారు. కులగణనలో 63 ప్రశ్నావళిని రూపొందించారు. కుటుంబ యజమాని, కుటుంబీకుల వివరాలు, ఆస్తులు, భూముల వివరాల ప్రశ్నలను పొందుపర్చారు. కుటుంబీకుల వ్యక్తిగత వివరాలు, సామాజికవర్గం, ఉప కులం, ఆధార్ నంబర్, దివ్యాంగుల వివరాలు, వృత్తి, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, వార్షికాదాయం, సంఘటిత, అసంఘిత రంగ కార్మికులు, కులవృత్తి, ఆదాయపన్ను, రిజర్వేషన్, విద్య ఉద్యోగ ప్రయోజనాలు, గత ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన ప్రయోజనాలు, ప్రజా ప్రతినిధిగా పనిచేస్తే రాజకీయ నేపథ్యం తదితర వివరాలు సేకరిస్తారు.

పార్ట్-2లో... ఐదేళ్లుగా తీసుకున్న రుణాలు, పశు సంపద, స్థిర, చరాస్తులు, వాహనాల సంఖ్య, రేషన్ కార్డు, గృహవిస్తీర్ణం, తాగునీటి వనరులు, కరెంట్ కనెక్షన్, వ్యక్తిగత మరుగుదొడ్డి వంటి వివరాలను సేకరిస్తారు. కుటుంబ యజమాని పేరు, మొబైల్ నంబర్, సంతకం తప్పనిసరి చేశారు. నవంబరు 30కల్లా సర్వే పూర్తికి డెడ్‌లైన్ విధించారు.

తూకంలో మోసంపై వ్యాపారుల నిలదీత

మర్పల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): తూకంలో మోసం చేశారని వ్యాపారులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన మర్పల్లిలో చోటు చేసుకుంది. గత వారం సంతలో ధాన్యం అమ్మిన తమను మోసం చేశారని కట్టెపాటుతండా రైతులు కొందరు మంగళవారం దళారులపై తిరగబడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. గత మంగళవారం అంగడికి వృద్ధ రైతు గరుమునాయక్ సోయా పంటను 25 బస్తాల్లో తెచ్చి విక్రయించాడు. ప్రతీ బస్తా 42కిలోలుందని, క్వింటాలుకు రూ.4వేల చొప్పున రూ.42,320 కాగితంపై రాసి డబ్బులిచ్చాడు. సాయంత్రం ఇంటికెళ్లిన రైతు కుటుంబీకులు చిట్టీ చూశారు. తూకంలో మోసం చేశాడని గుర్తించి వెంటనే సంతకు రాగా అప్పటికే వ్యాపారి వికారాబాద్ వెళ్లిపోయాడు. తిరిగి ఈ మంగళవారం ఉదయమొచ్చి కొనుగోలుదారుడిని ప్రశ్నించారు. అతడు పొంతన లేని సమాధానం చెప్పడంతో రైతులు ఆగ్రహంతో కాంటాను విసిరేశారు. తాము పోలీసులకు ఫిర్యాదు చేస్తామని అనడంతో దళారులు రైతులను సముదాయించి మరో రెండుక్వింటాళ్ల డబ్బులిచ్చారు. ప్రతీ మంగళవారం సంతలో దళారులు మోసం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. మార్కెట్ సిబ్బంది కూడా వారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.


ధాన్యం కొనుగోలుదారుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

జిల్లాలో కొత్తగా 8 పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

● వికారాబాద్ ఎస్పీ కె.నారాయణరెడ్డి

తాండూరు రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టపర్చేందుకు కొత్తగా మరో ఎనిమిది పోలీసుస్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఎస్పీ కె.నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం కరన్‌కోట్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ మాట్లాడుతూ.. స్టేషన్‌కొచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ సర్వేలో రాష్ట్రంలో కరన్‌కోట్ పీఎస్‌కు 7వ ర్యాంక్ రావడంతో ఎస్సై విఠల్‌రెడ్డిని అభినందించారు. సరిహద్దుల నుంచి కర్ణాటక నేరస్థులు రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశముందని, నిఘా పెంచాలన్నారు. తాండూరులో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరిస్తామన్నారు. ఎస్పీకి ఎస్ఐ విఠల్‌రెడ్డి, సిబ్బంది గౌరవవందనం చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్ఐలు పవన్‌కుమార్,రాజశేఖర్,కానిస్టేబుళ్లు ఉన్నారు.


పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

పెద్దేముల్: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయని ఎస్పీ నారాయణ రెడ్డి అన్నారు. నాగులపల్లిలో ఏర్పాటు చేసిన 35 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. తాను జిల్లాకు వచ్చాక మొదటిసారి నాగులపల్లిలో సీసీ కెమెరాలను ప్రారంభించడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ, సీఐ, స్థానిక ఎస్ఐ.గిరి తదితరులు ఉన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన డీఎల్పీవో

తాండూరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని తాండూరు డీఎల్పీవో శంకర్ నాయక్ దర్శించుకున్నారు. మంగళవారం శంకర్‌నాయక్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ ఉన్నారు.

గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తాం

తాండూరు రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొత్త గ్రంథాలయాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్‌రెడ్డి తెలిపారు. తాండూరు గ్రంథాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. కరన్‌కోట్‌లో ఎమ్మెల్యే సూచన మేరకు గ్రంథాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు

దోమ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా అడిషనల్ పీడీ సరళ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉపాధిహామీలో ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 వరకు జరిగిన పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించారు. అవినీతికి పాల్పడిన వారిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి భార్గవి, అంబుడ్స్‌మెన్ రాములు, తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేశ్‌బాబు, జయరాం పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు పక్కా భవనం ఏర్పాటు చేయాలి

వికారాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల పక్కా భవనం ఏర్పాటు చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీష్ అన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. పక్కా భవనం నిర్మించే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నాయకులు మహేష్, శివప్రసాద్, దయాకర్, సాయితేజ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనాథలను జాగ్రత్తగా చూసుకోవాలి

వికారాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): అనాథలను జాగ్రత్తగా చూసుకోవాలని వికారాబాద్ కోర్టు న్యాయాధికారి షీతల్ అన్నారు. మునిసిపల్ పరిధిలోని మహిత మినిస్ట్రీస్ అనాథ ఆశ్రమాన్ని సోమవారం సందర్శించి అనాథలతో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. న్యాయాధికారి వెంట న్యాయవాదులు వెంకటేష్, రాములు ఉన్నారు.

'క్యూబాపై అమెరికా ఆంక్షలు సరికాదు'

ఘట్‌కేసర్, అక్టోబరు29 (ఆంధ్రజ్యోతి): క్యూబాపై అమెరికా సంవత్సరాలుగా నిర్బంధం, ఆంక్షలు సరికాదని సీఐటీయూ ఘట్‌కేసర్ కార్యదర్శి ఎస్.సబిత అన్నారు. క్యూబాపై అమెరికా అంక్షలను నిరసిస్తూ ఘట్‌కేసర్‌లో మంగళవారం ట్రాన్స్‌పోర్టు కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేష్, చంద్రమోహన్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటిపై అపోహలొద్దు

తాండూరు/ తాండూరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): తాండూరు ప్రాంతంలోని ఆయా గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిపై అపోహలను తొలగించాలని వికారాబాద్ జిల్లా ఇంట్రా అండ్ గ్రిడ్ ఈఈ చలమారెడ్డి అన్నారు. తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ వాటర్‌మెన్‌లకు శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో గ్రిడ్ డీఈ విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ తేజ బాబు, గ్రిడ్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ప్రతిభ, సాయిప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

ఘట్‌కేసర్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.8,300కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఘట్‌కేసర్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆరేళ్లుగా రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అప్పు చేసి ఫీజుకట్టి సర్టిఫికెట్లు తీసుకుకున్నారని, ఆర్థిక స్థోమతలేక కొందరు ఉన్నత చదువులకు స్వస్తి చెప్పారన్నారు. మంత్రుల, ఎమ్మెల్యేల జీతాలకు ఇబ్బందుల్లేనప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే నిధుల్లేవనడం అన్యాయమన్నారు.బకాయిలను విడుదల చేస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పారని ఆరోపించారు. కార్యక్రమంలో శ్యామ్‌రావు, అనిల్, మనీశ్, భానుప్రకాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




ఘట్‌కేసర్‌లో ఆందోళన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చారిత్రక ఆలయంపై నిర్లక్ష్యం వద్దు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆదిబట్ల, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): శతాబ్దాల చరిత్ర కలిగిన మహమ్మాయి దేవి ఆలయం పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్న ఆలయ పాలకమండలిపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహమ్మాయి దేవి ఆలయ ప్రాంగణంలో మురుగునీరు చేరి హనుమాన్ విగ్రహం మునిగిపోయిన ఘటనపై ఈ నెల 28న ఆంధ్రజ్యోతిలో పచురితమైన 'మన్నించమ్మా.. మహమ్మాయి దేవి' శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనికి బీజేపీ, హిందూ సంస్థలు స్పందించాయి. బీజేపీ జిల్లా క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీపతిగౌడ్, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డిలు మంగళవారం ఆలయాన్ని సందర్శించి కోనేటి మురుగునీటిలో మునిగి హనుమాన్ విగ్రహాన్ని పరిశీలించారు. హిందూ దేవుళ్లంటే పాలకమండలికి విలువ లేదన్నారు. చారిత్రక ఆలయంపై ఇంత నిర్లక్ష్యమా అని ఎండోమెంట్ అధికారులను ప్రశ్నించారు. యుద్ధ ప్రాతిపదికన కోనేటిని, ఆలయ పరిసరాలు శుభ్రంచేయాలని వారు డిమాండ్ చేశారు


మురుగు నీటితో నిండిన కోనేటిని పరిశీలిస్తున్న నాయకులు

మేడ్చల్ పీఎస్‌ను తనిఖీ చేసిన డీసీపీ

మేడ్చల్ టౌన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): పోలీస్‌స్టేషన్‌ను మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో కేసులపై ఆరాతీశారు. రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న పెట్రోలింగ్ వ్యవస్థ, వాహనాల మెయింటెనెన్స్‌పై తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తేవాలని కోరారు. శాంతి భద్రతలకు చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ, ఎస్సైలు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



మాట్లాడుతున్న టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

వికారాబాద్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి ప్రతినిధి):మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే పాత పెన్షన్ విధానం అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ కోరారు. మంగళవారం వికారాబాద్ క్లబ్‌హాల్‌లో నిర్వహించిన సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల జిల్లాస్థాయి స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అమలుతో 20ఏళ్లుగా దశాబ్దాలుగా ఉద్యోగులు నష్టపోతున్నారన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వానికి భారంగా మారే సీపీఎస్‌కు స్వస్తి పలికి ఓపీఎస్‌ను పునరుద్ధరించాని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లోనూ పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని, ఇక్కడ కూడా ఓపీఎస్‌ను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, రాష్ట్ర కన్వీనర్ వెంకటేష్, రాష్ట్ర సాహిత్య విభాగం సభ్యుడు మురహరి, ఎం.శివప్రసాద్, వివిధ మండలాల ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాఘవేందర్, ప్రధాన కార్యదర్శిగా అయూబ్ ఎన్నికయ్యారు.

దీపావళి సందడి


అమ్ముతున్న ప్రమిదలు

(5వ పేజీ తరువాయి)

పాటించాలని పోలీసు ఉన్నతాధికారులు షాపు యజమానులకు సూచిస్తున్నారు. రద్దీ లేని ప్రదేశంలో, గ్రౌండ్లలో ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. టపాసుల రేట్లు ఆకాశానంటాయి. ఏది ముట్టుకున్నా పేలిపోయే రేట్లున్నాయి. గతేడాదితో పోలిస్తే 20శాతం రేట్లు పెరిగాయి. టపాసుల కొనాలంటే ఆలోచిస్తున్నారు సామాన్యులు.

కాగుతున్న నూనె ధరలు

దివాళి అంటేనే పిండి వంటలు, స్వీట్ల పండగ అంటారు. ప్రతీ ఇంటి నుంచి పిండి వంటల ఘుమఘుమ వాసనాలు వస్తుంటాయి. అయితే గతేడాది కంటే ఈ సారి వంటనూనెల ధరలు భారీగా పెరిగాయి. పల్లీ, సన్‌ప్లవర్, పామాయిల్ ధరలు సలసల కాగుతున్నాయి. పెరిగిన నూనె ధరల ప్రభావం సామన్యులు, మధ్య తరగతి వారిపై ఎక్కువగా పడింది. పిండి వంటల జోలికే పోవడం లేదు. సరుకుల ధరలు సైతం మండిపోతున్నాయి. బియ్యం ధరలు సామాన్యులకు అందనంత ఎత్తులోకి వెళ్లాయి.


వికారాబాద్‌లో ఏర్పాటు చేసిన క్రాకర్స్ షాప్

పూల ధరలకు రెక్కలు

పండగ సందర్భంగా పూల ధరలకు రెక్కలు వచ్చాయి. పూలు సాగు చేసిన రైతులకు దీపావళి పండగ కాసులు కురిపిస్తుంది. అయితే డిమాండ్‌కు అనుగుణంగా మార్కెట్లోకి పూలు రాకపోవడంతో పూల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కిలో చామంతి రూ.200 ఉండగా, బంతి రూ.100, గులాబీ రూ.200, లిల్లీ రూ. 160 వరకు పలుకుతోంది. అలాగే ఒక్కో గుమ్మడి కాయ సైజును బట్టి రూ.150 నుంచి రూ.300 వరకు విక్రయిస్తున్నారు.

టపాసుల ధరలు భారీగా పెరిగాయి

ఈసారి రూ.2లక్షల విలువైన టపాసులు తీసుకువచ్చాం. ధరలు 20శాతం వరకు పెరిగాయి. పేద, మధ్య తరగతి వారికి భారమే. గతేడాది 2వేల టపాసులు కొన్న వారు ఈసారి వెయ్యి రూపాయలవే కొంటున్నారు.
- కుంచం నవీన్, టపాసుల వ్యాపారి, చేవెళ్ల

తల్లిదండ్రులపై మమకారం

● విగ్రహాలను ప్రతిష్ఠించిన కుమారులు

కొడంగల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): జన్మనిచ్చిన తల్లిదండ్రులపై మమకారంతో కొడుకులు వారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. కొడంగల్ మండలం రుద్రారానికి చెందిన గొల్ల బుగ్గమ్మ 2019లో, ఆమె భర్త లక్ష్మప్ప 2023లో చనిపోయారు. వీరికి ఐదుగురు కొడుకులు. వీరిలో రెండో కుమారుడు తిమ్మప్ప, చిన్న కుమారుడు మల్లప్ప తల్లిదండ్రులపై ప్రేమ, మమకారంతో వారి పొలంలో మంగళవారం విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేయించారు. అప్పట్లో తల్లిదండ్రుల అంత్యక్రియలు నిర్వహించిన శ్మశాన వాటిక నుంచి మట్టినితెచ్చి పొలంలో సమాధులు కట్టారు. ఇప్పుడు సమాధుల వద్దే విగ్రహాలు ప్రతిష్ఠించారు. బంధువులు, గ్రామస్తులను పిలిచి పెద్దఎత్తున పండుగ నిర్వహించారు.


ఏర్పాటు చేసిన లక్ష్మప్ప, బుగ్గమ్మల విగ్రహాలు

క్రైం కార్నర్

మున్సిపల్ కమిషనర్ పేరుతో ఫేక్‌కాల్

● ట్రేడ్ డబ్బులు ఫోన్‌పే చేయాలని దుకాణదారుడికి ఫోన్

తాండూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కమిషనర్ పేరుతో ఓ గుర్తుతెలియని వ్యక్తి నుంచి దుకాణదారుడికి ఫేక్‌కాల్ వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. తాండూరుకు చెందిన మనోహర్ ప్లైవుడ్ షాపు నిర్వహిస్తున్నాడు. అయితే అతడికి ఓ గుర్తుతెలియని వ్యక్తి సెల్‌నంబర్ 9032088447 నుంచి ఫోన్‌కాల్ చేశాడు. 'నేను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రావును మాట్లాడుతున్నా. మీ విశ్వకర్మ ప్లైవుడ్ షాపునకు సంబంధించి ట్రేడింగ్ ట్యాక్స్ పెండింగ్‌లో ఉంది. రూ.19వేలు వెంటనే ఫోన్‌పే చేయండి. లేదంటే మా సిబ్బంది వచ్చి మీ షాప్‌లోని వస్తువులను తీసుకెళ్లి సీజ్ చేస్తారు.' అంటూ చెప్పడంతో మనోహర్ కంగారుపడ్డాడు. గతేడాది ట్రేడ్‌కు సంబంధించి రూ.1880 చెల్లించినా మళ్లీ ఎందుకు అడుగుతున్నారని అనుమానం వచ్చి విషయాన్ని ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకువచ్చాడు. దీంతో వెంటనే మున్సిపల్ అధికారులను ఆరాతీయంతో తాము ఎవరూ ఫోన్ చేయలేదని తెలపడంతో అది ఫేక్‌కాల్ అని తేలింది. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగి పోవడంతో తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి వాట్సాప్ ద్వారా వ్యాపారులను, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పెద్దఎత్తున అవగాహన కల్పించడంతో వ్యాపారులు, ప్రజలు ఫేక్ ఫోన్‌కాల్స్‌పై అప్రమత్తమవుతున్నారు.

యువకుడి ఆత్మహత్య

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): అనారోగ్య కారణంతో ఓ యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. సీఐ పరశురాం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఘట్‌కేసర్, బాలాజీ నగర్‌కు చెందిన బర్ల కిష్టయ్య కుమారుడు బర్ల కుమార్ అలియాస్ శివ(32) కొంతకాలంగా కాలేయ సమస్యతో బాధపడుతుండేవాడు. నొప్పిభరించలేక మంగళవారం మధ్యాహ్నం ఘట్‌కేసర్ చిన్నచెరువు సమీపంలో చెట్టుకింద ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

దుకాణంలో అగ్ని ప్రమాదం

ధారూరు, అక్టోబర్ 29 (ఆంధ్రజ్యోతి): సౌండ్స్, డెకొరేషన్ దుకాణంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటన సోమవారం అర్ధరాత్రి ధారూరు మండల పరిధిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. నాగారం గ్రామానికి చెందిన బోయిని నవీన్ సౌండ్స్, డెకొరేషన్ దుకాణం నిర్వహిస్తున్నాడు. కాగా సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత దుకాణంలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో దుకాణంలో ఉన్న వివిధ రకాల డెకొరేషన్, సౌండ్స్ బాక్సులు దగ్ధమయ్యాయి. దుకాణంలో ఉన్న రూ.2లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు నవీన్ తెలిపారు.

అనుమతి లేకుండా టపాసులు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా టపాసులు విక్రయిస్తున్న ఓ వ్యక్తిపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ పరశురాం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అంకుశాపూర్‌కు చెందిన మహ్మద్ అర్షద్ కిరాణ దుకాణంలో అనుమతి లేకుండా టపాసులు విక్రయిస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు దాడిచేశారు. ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా విక్రయించేందుకు టపాసులు నిల్వచేశాడు. వాటిని స్వాధీనం చేసుకొని అర్షద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

దొంగ అరెస్ట్.. నాలుగు బైక్‌లు స్వాధీనం

పరిగి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాల దొంగను పరిగి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బొంరాసిపేట్ మండలం ఏర్పుమల్ల గ్రామానికి చెందిన నట్టలి హనుమంతు వారం రోజుల వ్యవధిలోనే నాలుగు చోరీలు చేశాడు. పరిగిలోని నవదుర్గ వైన్స్ దగ్గర ఏదుల గోవర్ధన్‌కు చెందిన బైక్, మణికంట క్లాత్‌షాపు దగ్గర వర్కల అశోక్‌కు చెందిన బైక్, గంజ్‌రోడ్‌లో కుమ్మరి విఠలయ్య బైక్, అవంతప్రసాద్‌లకు చెందిన స్కూటీని చోరీ అయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అనుమానితుడిగా హనుమంతును విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించామని, మూడు బైక్‌లు, స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు కొనేళ్లగా పరిగి, తాండూరు ప్రాంతాల్లో పలుమార్లు బైక్‌లు, ఆటోలు చోరీ చేసి పలు కేసుల్లో జైలు శిక్ష అనుభవించాడు.

సిద్దులూరులో వీధి కుక్క బీభత్సం

వికారాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిద్దులూరు గ్రామంలో ఓవీధి కుక్క బీభత్సం సృష్టించింది. మంగళవారం ఒకే రోజు ఏకంగా గ్రామంలో 10మందిని కరువడంతో గ్రామస్తులు గాయాలపాలయ్యారు.దీంతో గ్రామంలో ప్రజలు బయట తిరుగాలంటే భయపడుతున్నారు. వికారాబాద్ పట్టణంతో పాటు మండలంలో ఏ గ్రామంలో చూసినా కుక్కల వల్ల ప్రజలు భయపడుతూ ఎప్పుడు ఏ వైపు నుంచి వచ్చి దాడి చేస్తాయోనని భయపడుతున్నారు. ఇటీవల మునిసిపల్ సమపంలో చిన్నారులపై కుక్కలు దాడిచేసిన విషయం తెలిసిందే.

నేరస్తులు న్యాయాధికారి ముందు హాజరవ్వాలి

బొంరాస్‌పేట్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వివిధ సెక్షన్‌ల కింద కేసులు నమోదైన పాత కొడంగల్‌కు చెందిన పాతకోట్ల ప్రశాంత్, హకీంపేట్‌కు చెందిన పింజరి బాబా వెంటనే కొడంగల్ మున్సిఫ్‌కోర్టు న్యాయాధికారి ఎదుట హాజరు కావాలని ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

దుద్యాల తహసీల్దార్‌గా కిషన్‌నాయక్

బొంరాస్‌పేట్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): దుద్యాల మండల నూతన తహసీల్దార్‌గా కిషన్‌నాయక్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. పెద్దేముల్ మండలం నుంచి బదిలీపై వచ్చిన కిషన్ నాయక్‌ను సిబ్బంది సన్మానించారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

● తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

యాలాల, అక్టోబరు (ఆంధ్రజ్యోతి) 29: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అగ్గనూరులోని మారుతి కాటన్ మిల్లు వద్ద సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, హన్మంతు, అమృతయ్య, మొగులప్ప, భీమప్ప, భీమప్ప, అక్బర్ బాబా పాల్గొన్నారు.

బీసీ శ్మశానవాటికను అభివృద్ధి చేయండి

తాండూరు: తాండూరు బీసీ శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని బీసీ సంఘం తాండూరు నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

సభ్యత్వ నమోదులో జిల్లాను ముందుంచాలి

వికారాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సభ్యత్వ నమోదులో వికారాబాద్ జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమ జిల్లా ఇన్‌చార్జి కేఎస్ రత్నం అన్నారు. వికారాబాద్ పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాదవరెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్లనందుతో కలిసి నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు.

మోమిన్‌పేట్: మండలంలోని చక్రంపల్లి, అమ్రాదికుర్దు గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం హాజరయ్యారు. బీజేపీ సభ్యత్వ నమోదును పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.

మర్పల్లి: మండలంలోని పట్లూర్‌లో బీజేపీ సభ్యత్వ నమోదును నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొని మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కార్యకర్తలు కృషి చేస్తున్నారన్నారు.

క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగితే విజయం వరిస్తుందని అంకుశాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ(మహేంద్రహిల్స్) కళాశాల ప్రిన్సిపాల్ స్నేహలత తెలిపారు. ఈ నెల 27, 28న ఉస్మానియా యునివర్సిటీలో జరిగిన 10 కిలోమీటర్ల క్రాస్ కంట్రీ పోటీల్లో మహేంద్రహిల్స్ డిగ్రీ కళాశాలకు చెందిన మల్లికా స్వర్ణం, అనుష రజత పతకం సాధించారు. దీంతో కళాశాలలో మంగళవారం వారిని అభినందించారు.

ఎన్ఎస్ఎస్‌లో చేరి సమాజ సేవ చేయాలి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 29,(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో చేరి సమాజ సేవ చేయాలని నీలిమా మెడికల్ కళాశాల డీన్ లక్ష్మి ప్రసన్న తెలిపారు. వెంకటాపూర్‌లోని నీలిమా మెడికల్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.

దైవభక్తితో జీవితంలో వెలుగులు


వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, అక్టోబరు 29:(ఆంధ్రజ్యోతి): దైవభక్తిని కలిగి ఉంటే అందరి జీవితాల్లో వెలుగులు నిండుతాయని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ అన్నారు. పట్టణంలోని ఈశ్వరీయ బ్రహ్మకుమారి మధు అక్కయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఓంశాంతి నిలయంలో దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎక్స్‌రే యంత్రం నిర్వహణకు విరాళం

మేడ్చల్ టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'సౌకర్యం ఉన్నా.. ప్రయోజనం సున్నా' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి కాంగ్రెస్ నేత గుండ్లపోచంపల్లి కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్‌యాదవ్ స్పందించారు. ఆయన తన జన్మదినాన్ని పురస్కరించుకుని మేడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. దీనికి తోడు వృథాగా ఉన్న ఎక్స్‌రే యంత్రం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎక్స్‌రే మిషన్‌ను వినియోగంలోకి తీసుకొచ్చి పేదలకు వైద్యసేవలు అందించాలని రూ.10వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కొడె మహేష్ యాదవ్, నడికొప్పు రంజీత్, నరేందర్, రేగి రాజు, రాకేష్, శ్రీకాంత్, సాయి పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధికి కమీషన్ ఏజెంట్లు సహకరించాలి


మాట్లాడుతున్న చైర్మన్ మహేందర్‌రెడ్డి

మర్పల్లి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మార్కెట్ అభివృద్ధికి కమీషన్ ఏజెంట్లు సహకరించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. మర్పల్లి మార్కెట్ యార్డులో మంగళవారం కమిషన్ ఏజెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్‌యాదవ్, సంగీత, రాజశేఖర్, నర్సింహులు, ఎస్.నర్సింహులు, ఇసాక్, కృష్ణారెడ్డి, రమేశ్, శివరాజ్ పాల్గొన్నారు.

ఓటరు ముసాయిదా విడుదల

(5వ పేజీ తరువాయి)

నవంబరు 28వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. 2025, జనవరి ఒకటో తేదీ నాటికి 18ఏళ్లు నిండిన వారందరినీ ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నవంబరు 9, 10వ తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. డిసెంబరు 6 వరకు జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారు. వచ్చే ఏడాది జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు.

18ఏళ్లు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు కావాలి

ముసాయిదా ఓటర్ల జాబితాలపై మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఓటుహక్కు ప్రాముఖ్యత గురించి యువతీ యువకులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.అక్టోబరు 29 నుంచి నవంబరు 28వ తేదీ వరకు కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, జాబితాలో అభ్యంతరాలపై ఫిర్యాదులు, దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ న్యామత్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ ఉష, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు తెలియకుండానే వారి పేరిట రుణాలు!

(5వ పేజీ తరువాయి)

రాములుకు చెందిన అదే భూమిపై అతడికి తెలియకుండా మరో రూ.లక్ష రుణం కూడా మంజూరైంది. ఈ రుణాన్ని చెల్లించాలని బ్యాంకు నుంచి రాములుకు ఫోన్లువచ్చాయి. దీంతో రాములు బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా తనకు తెలియకుండా తన పేరిట ఉన్న మరో రుణం ఉన్న సంగతి తెలిసింది. చిన్న పొరపాటు జరిగిందని, ఆ డబ్బును తామే చెల్లిస్తామని వారం క్రితం చెప్పిన బ్యాంకు సిబ్బంది ప్రస్తుతం తమకు సంబంధం లేదని అంటున్నారు. అలాగే, షేక్ ముఖీద్ పాష అనే మరో రైతు తనకు ఉన్న రూ.1.60 లక్షల రుణాన్ని రెండు నెలల క్రితం రెన్యువల్ చేసుకోగా అది జరగలేదని, రుణాన్ని చెల్లించాలని బ్యాంకు అధికారులు అడుగుతున్నారు. ఇలా పలువురు రైతులకు బ్యాంకు నుంచి ఫోన్లు, మెసేజ్‌లు రావడం, బ్యాంకుకు వెళ్లి ఆరా తీయడంతో జరిగిన మోసం బయటపడింది. దీంతో బాధితులు కొందరు తమకు జరిగిన మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సదరు బ్రాంచ్ మేనేజర్‌ను 'ఆంధ్రజ్యోతి' ప్రశ్నించగా.. ముగ్గురు నలుగురు రైతుల ఖాతాలకు సంబంధించి పొరపాట్లు జరిగాయని, ఆ మొత్తాన్ని మళ్లీ చెల్లించేసామని చెప్పారు. ఆ పొరపాట్లు గత మేనేజర్ హయాంలో జరిగాయని వివరణ ఇచ్చారు.

పోలీస్ విధుల పట్ల అవగాహన ఉండాలి

వికారాబాద్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పోలీసుల విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని వికారాబాద్ సీఐ భీమ్ కుమార్ తెలిపారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ నిర్వహణపై స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పూడూరు: చెన్‌గోముల్ పోలీసుస్టేషన్‌ను మంగళవారం విద్యార్థులు సందర్శించగా ఎస్ఐ మధుసూదనరెడ్డి విద్యార్థులకు పోలీసు స్టేషన్‌లోని లాకప్, వెపెన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

బంట్వారం(కోట్‌పల్లి): స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం బంట్వారం ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, కోట్‌పల్లి ఎస్ఐ స్రవంతి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించారు.

సంక్షిప్తంగా..

ఆలయంలో ప్రత్యేక పూజలు

శామీర్‌పేట: శామీర్‌పేటలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు.

గ్రామ స్థాయి సామాజిక తనిఖీ

దోమ: గామ పంచాయతీలో 2023-24 సంవత్సరానికి సంబంధించి గ్రామ స్థాయి సామాజిక తనిఖీలో భాగంగా మాజీ సర్పంచ్ కే.రాజిరెడ్డి మంగళవారం కూలీలతో సమావేశం నిర్వహించారు. పనులను గుర్తించడంలో ఉపాధి సిబ్బంది విఫలమయ్యారని, కూలీలకు తగిన వేతనం అందించడం లేదని డీఆర్‌పీకు ఫిర్యాదు చేశారు.

జాతీయ సమైక్యతా దినోత్సవం

కీసర: రాంపల్లి దాయరలో జూబ్లీ హిల్స్ పబ్లిక్ స్కూల్ అధ్వర్యంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు.

విజిలెన్స్ వారోత్సవాలు

ఘట్‌కేసర్ రూరల్: అవినీతి రహిత సమాజస్థాపనే లక్ష్యంగా ముందుకు సాగాలని ఘనాపూర్ పవర్‌గ్రిడ్ సంస్థ ఇన్‌చార్జి డి.లూసియన్ తెలిపారు. విజిలెన్స్ వారోత్సవాలు-2024లో భాగంగా మంగళవారం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కళాశాల, అనురాగ్ యూనివర్సిటీల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

'పది'విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

బొంరాస్‌పేట్: మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని డీటీడబ్ల్యూవో కమలాకర్‌రెడ్డి తెలిపారు. బొట్లవనితండా గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

వ్యర్థాల తొలగింపు

శామీర్‌పేట: అనంతరం తూంకుంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేణుక శామీర్‌పేట పెద్ద చెరువు నీటిలో వ్యర్థాలు తొలగింపును మంగళవారం చేపట్టారు.

మహిళలకు రక్షణగా షీటీమ్

వికారాబాద్: మహిళల రక్షణకు షీటీమ్ పనిచేస్తోందని సీఐ భీమ్‌కుమార్ అన్నారు. గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులకు సోమవారం షీటీమ్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు

బొంరాస్‌పేట్: మండలంలోని ఏర్పుమళ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం బదిలీ అయిన ఉపాధ్యాయులు నీలకంఠం, సురేశ్, శ్రీనివాస్‌లకు హెచ్‌ఎం రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

కొబ్బరి చిప్పలకు వేలం

వికారాబాద్: శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయంలో కార్తీక మాసంలో నవంబర్ 5 నుంచి 30 వరకు దేవస్థానంలో కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనే హక్కుకు నవంబర్ 2న వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఆలయ ఈవో టి.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు ఆలయ ప్రాంగణంలో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. రూ.10వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

మర్పల్లి: బాల్య వివాహాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ సురేశ్ అన్నారు. మండలంలోని సిరిపూరంలో మంగళవారం బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

తాగునీరు వృథా

తాండూరు: భద్రేశ్వర ఆలయ సమీపంలో మంగళవారం తాగునీటి పైపులైన్ లీకేజీ కారణంగా నీరంతా రోడ్డుపై వృథాగా పారింది. ఈ కారణంగా ఆయా కాలనీ వాసులకు తాగునీరు సరఫరా కాలేదు.